### థర్మల్‌పవర్‌స్టేషన్‌లో 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి

# ప్రారంభించిన సీఎం

◆ ఒక యూనిట్‌ను జాతికి అంకితం చేసిన సిఎం రేవంత్



**మిర్యాలగూడ నవభూమి,డిసెంబర్ 7:–** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన, ప్రజాపాలన విజయోత్సవాలు ముగింపు సందర్భంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ 2 లో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని శనివారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. విద్యుత్ స్టేషన్ ను జాతికి అంకితం చేశారు. యూనిట్ ప్రారంభ కార్యక్రమానికి జెన్కో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భారీ బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం 3.15 గంటలకు రావాల్సిన ముఖ్యమంత్రి 4.07 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా యాదాద్రి పవర్ ప్లాంట్ కు చేరుకున్నారు.4.20 గంటలకు ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పైలాన్ కు చేరుకొని ఆవిష్కరించి యూనిట్ 2 ద్వారా విద్యత్ ఉత్పత్తిని ప్రారంభించి 800 మెగా వాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. తిరిగి కాన్వాయ్ ద్వారా హెలిప్యాడ్ కు చేరుకొని 5 గంటలకు హెలికాప్టర్ లో తిరిగి నల్గొండకు వెళ్లిపోయారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ముఖ్యమంత్రి గడిపారు. అందులో 40 నిమిషాలు స్టేషన్ లో తిరిగి అన్ని విషయాలు అడిగితెలుసుకున్నారు. సుమారు 4,000 మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సుమారు 30,000 కోట్ల రూపాయల వ్యయంతో 2016లో శంకుస్థాపన చేశారు. ఐదు యూనిట్లలో




ప్రస్తుతానికి ఒక యూనిట్ ను ప్రారంభించారు. మిగిలిన 4 యూనిట్లు మార్చి నెలాఖరు లోగా పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జైవీర్రెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి, వైటీపిఎస్ చైర్మన్ సందీప్ సుల్తానియ, టీజిఎస్డీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, సీఈ సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉన్నారు 2

### బకాల్వాడ జడ్పిహెచ్ఎస్‌లో

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



2

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

08 డిసెంబర్,2024 ఆదివారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


### సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల శాంతియుత

# రిలే నిరాహారదీక్షలు



**పెన్‌పహాడ్, డిసెంబర్ 7( నవభూమి)** సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేయుచున్న అన్ని విభాగాలు ( ఎం ఐ ఎస్ , ఎల్ డి ఏ , ఐ ఈ ఆర్ పి లు, సీఆర్పీ లు, పార్ట్ టైం ఇన్స్ట్రుచెర్స్ పి టి ఐ లు) మరియు మెసెంజర్) మండల వనరుల కేంద్రంలో రాష్ట్ర ఎస్ ఎస్ ఎ జేఏసీ అదేనుసారం,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనీ గుర్తు చేస్తూ తలపెట్టిన సమ్మె మరియు సమ్మె ఆవశ్యకతను రాష్ట్ర అధికారులకు మరియు జిల్లా అధికారులకు అటులనే మండల విద్యాధికారులకు రాష్ట్ర జేఏసీ,జిల్లా జేఏసీ మరియు మండలంలో పనిచేయు ఎస్ ఎస్ ఎ కాంట్రాక్టు ఉద్యోగులందరూ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది..అందులో భాగంగానే మండల కేంద్రంలోని స్థానిక మండల వనరుల కేంద్రం నందు శాంతియుత నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు షేక్ సయ్యద్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ లో దాదాపు 20 సంవత్సరాల నుండి ఈ కాంటాక్ట్ పద్ధతిలోనే పనిచేయుచున్నాము మాకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండానే ఉన్నది.ఎలక్షన్ లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేసి రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగినది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నను ఎటువంటి హామీను నిలబెట్టుకోలేదు అందుకే తప్పని పరిస్థితిలో సమ్మె సైరన్ మోగించవలసిన అవసరం ఏర్పడినదని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని ఎస్ ఎస్ ఏ లోని అన్ని విభాగాలను రెగ్యులైజేషన్ చేయాలని అప్పడివరకు టైమ్ స్కేల్ ఇవ్వాలని కోరనైనది..ముందు ముందుకు జిల్లా స్థాయిలో అటు పిమ్మట రాష్ట్ర స్థాయిలో ఈ సమ్మె ఉదృతం కాబోతున్నదని తెలిపారు..ఈ సందర్భంగా మండలంలోని అన్ని ఉపాద్యాయ యూనియన్స్ మద్దతు గూడా తెలపాలని వారు కొరనైనది.ఈ కార్యక్రమంలో పిండి పోలు సుదర్శన్, ఉప్పలయ్య, భాగ్యలక్ష్మి, సునీత, తిరుపతమ్మ, శ్రీలక్ష్మి, సంధ్యారాణి, సాహితి, అమృత, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఈత కల్లు కోసమని వచ్చి

# ఐదుగురు యువకులు జల సమాధి



3

## సమస్యలు పరిష్కరించకుంటే 10 నుండి సమ్మె

### ఎంఈఓ బాలుకు నోటీసిచ్చిన సర్వశిక్షా ఉద్యోగులు





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 7:–** సర్వశిక్షా అభియాన్ లో పని చేస్తున్న అన్ని విభాగాల సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 10 నుండి నిరవధిక సమ్మె చేపడతామని శనివారం స్థానిక ఎంఇఓ ఎల్.బాలునాయక్ కు సమ్మె నోటీసు అందజేశారు. అభియాన్ కింద గత 20 సంవత్సరాలుగా సీసీఓ, ఎంఐఎస్ –సిఓ, కెజివిబి, ఐఈఆర్పి, సిఆర్పిలు, పిటిఐ తదితర పోస్టుల్లో కాంట్రాక్టు ఉద్యోగాల్లో పని చేస్తున్నారని, ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని ఆరోపించారు.ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ.10లక్షలు, ఆరోగ్య భీమా కింద 10లకలు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 10 నుండి నిరవధిక సమ్మె చేపడతామని ఎంఒకు వినతిపత్రం సమర్పించారు. అభియాన్ ఉద్యోగులు నిరంజన్, జి.హరిత, పి.సైదా, నాగేందర్, గోవర్ధనచారి, రామకృష్ణ, వంశికిరణ్, రామకృష్ణ, ఉమాశంకర్ ఉన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యం షష్టి

### సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 07** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వామి చిలువేరు బాల నరసింహ సుజిత దంపతుల ఆర్థిక సహాయంతో మహాగణపతి హెూమం, కలశ పూజ, అనంతరం స్వామివారికి సర్వాభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రత్యేక భజనలు ఏర్పాటుచేసి అయ్యప్ప స్వాములు అందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం సభ్యులు రాపోలు రామచంద్రం, ఈ న్నం శివకుమార్, రేపాక జగన్ గుప్తా, దోర్నాల గణేష్, శెట్టి శ్రీనివాస్, కర్నాటి నరసింహ, ఉన్నారు.



### బకాల్వాడ జడ్పిహెచ్ఎస్‌లో

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**మిర్యాలగూడ నవభూమి,డిసెంబర్ 7:–** కీ.శే. చీమల కొండ సురేష్ (డైరెక్టర్ అడ్వాన్స్ ఆటో పార్ట్స్ కంపెనీ, అమెరికా) స్మారక కంప్యూటర్ ల్యాబ్ ని మిర్యాలగూడకు చెందిన వనమాల దుర్గాప్రసాద్ (అమెరికన్ సాఫ్ట్వేర్ ఉద్యోగి) మిత్రులు వికాస్ నేతృత్వంలో లక్ష్మీ ,సైదిరెడ్డి ,సురేందర్ రమేష్, సాంబయ్య ,శ్రీను మమత మిత్ర బృందం శనివారం బకాల్వాడ జడ్పి ఉన్నత పాఠశాలలో సుమారు 4 లక్షల విలువైన 9 కంప్యూటర్లను, టీవీని వనమాల దుర్గాప్రసాద్ పేరిట ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ లాబ్ ను ప్రముఖ వ్యాపారవేత్త రంగా రంజిత్ ప్రారంభించగా ఆయన సతీమణి మాధవి టీవీ వీడియో క్యామ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కరుణాకర్రెడ్డి మాట్లాడుతూ బకాల్వాడ జడ్పి ఉన్నత పాఠశాలలో అన్ని వనరులు వసతులున్న కంప్యూటర్ విద్య అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు కంప్యూటర్ విద్య అందుకోలేకపోతున్నారని దానికి దాతలు సహకరించి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారికీ కృతజ్ఞతలు తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన రంగా రంజిత్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకుని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని భవిష్యత్తులో సాఫ్ట్వేర్ కొలువుల్లో పేద విద్యార్థులు స్థిరపడటం కోసం వనమాల దుర్గాప్రసాద్ మిత్రులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమావేశంలో వెబ్ క్యామ్ ని ప్రారంభించిన మాధవి, మమత, సురేందర్, శ్రీను సాంబయ్య, వికాస్ లక్ష్మి, సైదిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మరిన్ని అవసరాల్ని తీరుస్తామని భవిష్యత్తులో స్థిరపడటానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున ఎన్ఎస్పి క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థి వనం దుర్గాప్రసాద్ సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి ప్రభుత్వ పాఠశాల పేద పిల్లల అభ్యున్నతి కోసం కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని ప్రభాకర్ కస్తూరి అన్నారు. దుర్గాప్రసాద్ మిత్రబృందం కోరినట్లుగా పాఠశాల పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడానికి ఇన్స్ట్రక్టర్ గా ముందు కొచ్చిన పాఠశాల హిందీ సహెూపాధ్యాయుడు అజ్మత్ ఖాన్ ను దుర్గాప్రసాద్ మిత్రబృందం , హెచ్ఎం కరుణాకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ కు సహకరించిన రంజిత్, మాధవిలు, రమేష్, లక్ష్మి, వికాస్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టాఫ్ ను షాలువాలతో సత్కరించగా, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డిని దుర్గాప్రసాద్ మిత్ర బృందం సన్మానించారు. సమావేశంలో రాజు. శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, రాంబాయి, మక్లా ,శివ, నెహ్రూ, శ్రీను, సునీత, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, పిడి సైదులు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.



### థర్మల్‌పవర్‌స్టేషన్‌లో 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి

# ప్రారంభించిన సీఎం








## శివాలయంలో పంచలోహ విగ్రహాలు చోరీ



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 7:–** మిర్యాలగూడ మండలం లారీ అసోసియేషన్ భవనం సమీపం సాగర్ రోడ్లోని శివాలయంలో శుక్రవారం రాత్రి సుమారు 9:30 గంటలు 11: 30గంటల మధ్య ఆలయ తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు మూడు పంచలోహ విగ్రహాలు, శఠగోపం దొంగిలించుకెల్లారు. ఆలయ పూజారి వీరభద్రయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ఐ పి.లోకేష్ శనివారం తెలిపారు. వాటి విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటాయని తెలిపారు.

## ఎన్నాళ్లో వేచిన ఉదయం

**నల్లగొండ, –నవభూమి:** జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఉద్దేశ్యంతో చేపట్టిన బ్రాహ్మణవెల్లెంల–ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. ఫ్లోరోసిసతో బాధపడే తన సొం త గ్రామం, పరిసర ప్రజల ఇక్కట్లు తీర్చేందుకు 2007లో ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏఎమ్మార్పీ ద్వారా బ్రాహ్మణవెల్లెంలకు నీటి ని తీసుకువచ్చి ఇక్కడ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి లక్ష ఎకరాలకు నీరివ్వాలని పథకానికి రూపకల్పన చేశారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి ఈ పథకానికి రూ.699కోట్లు మంజూరు చేయించారు. 2007లో సీఎం వైఎసఆర్ ఈ పథకానికి శంకుస్థాపన చేశారు. 2009లో పనులు ప్రారంభించగా, 2013 వరకు పనులు వేగంగా సాగినా పథకం పూర్తికాలేదు. అనంతరం గత పదేళ్లలో ఈ పథకం ముందుకు సాగలేదు. గత ఎన్నికలకు ముందు పంపుహౌస్, లిఫ్టుల పనులు పూర్తిచేసి ట్రయల్‌రన్ నిర్వహించినా, రిజర్వాయర్, కాల్వల పను లు అలాగే ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చా క ఈ పథకానికి రూ.100కోట్ల నిధులు కేటాయించడంతోపాటు, పెండింగ్ పనులపై దృష్టిపెట్టింది. తాజాగా రిజర్వాయర్‌ని నీటితో నింపారు. కాల్వల నిర్మాణాలకు భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారు. శనివారం ఈరిజర్వాయర్‌కు నీటిని వి డుదల చేయించడంతో పాటు,పైలాన్‌ను సీఎం ఆవిష్కరించనున్నారు. మరో ఆరునెల ల్లో కాల్వల నిర్మాణం పూర్తిచేసేందుకుఅవసరమైన రూ.400 కోట్ల నిధులను శనివారం సీఎం మంజూరుచేస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి.

## సాయన్నకు ఘనసన్మానం



**పెన్‌పహాడ్,డిసెంబర్ 07( నవభూమి)** మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న చిత్తలూరి సాయన్న ఉద్యోగం గత నెలలో పర్మినెంట్ కాగా పదోన్నతి పై సూర్యపేట తాళ్లగడ్డ ఏపీజీవీబీ బ్యాంక్ కు బదిలీ కావడంతో శనివారం స్థానిక బ్యాంకులో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా మేనేజర్ ప్రమోద్ మాట్లాడుతూ సాయన్న అంకిత భావంతో విధులు నిర్వహించే వారని ఎక్కడ బాధ్యతలు చేపట్టిన వినియోగ దారుల మన్ననలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ ప్రశాంత్, బ్యాంక్ మిత్రా వగ్గు సుధ,వివోయేలు చనగాని మమత,వెన్న సరిత, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు పాలకులే బాధ్యులు

### ఐద్వా పట్టణ కార్యదర్శి గోవర్ధన



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 7:-**మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలో డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులు మహిళలపై జరుగుతున్న హింసను ఆరికట్టాలని సెమినార్ శనివారం నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు వృద్ధులపై జరుగుతున్న అత్యాచారాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని భవిష్యత్తులో ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఐద్వా పట్టణ కార్యదర్శి పాదూరు గోవర్ధన అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని ఉచిత బస్సు స్వాగతిస్తున్నాం కానీ బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని గ్రామాలకు బస్సులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని బస్సులను నడిపించాలని, మహిళా భరోసా 2,500 ప్రతి మహిళకు కల్పించాలని ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాదూరు గోవర్ధన ఐద్వా మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గాదే పద్మమ్మ. ఐద్వా టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల కృష్ణవేణి, సహాయ కార్యదర్శి నేరెళ్ల సరిత, ఐద్వా నాయకురాళ్లు ఎన్.జానకమ్మ. కీర్తి. ఆకేశ్వరి, అచ్చమ్మ, ఎస్కె హనీఫా పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి

**నిడమనూరు, -నవభూమి:** జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా నిడమనూరు మండలకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి వీ శ్రీహరి ఎంపికయ్యారు. గత నెల 7, 8, 9 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని మెరుగైన ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. మహారాష్ట్రలో ఈ నెల 9, 10, 11, 12 తేదీల్లో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున శ్రీహరి ఆడనున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థి శ్రీహరిని ప్రిన్సిపాల్ పాశం వెంకట్‌రెడ్డి, పీఈటీ కోటేష్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాక్షించారు.

## ఈత కల్లు కోసమని వచ్చి

# ఐదుగురు యువకులు జల సమాధి

◆ చెరువులోకి అదుపుతప్పి దూసుకెళ్లిన కారు







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 07** ఈత కల్లు కోసమని వచ్చి కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్పురం గ్రామ శివారులోచోటుచేసుకుంద ఈ ప్రమాదంలో ఎల్బీనగర్ లోని ఆర్టీసీ కాలనీ, సిరి నగర్ కాలనీకి చెందిన ఇంద్రవెల్లి హర్షవర్ధన్ 23, తీగుళ్ల వంశీ 24, జల్ల వినయ్, 21, వీరమల్ల విగ్నేశ్వర్ 20 , బళ్ళు 19 మృతి చెందగా. మేడబోయిన మణికంఠ ప్రాణాలతో బయటపడ్డాడని పోలీసులు తెలిపారు.పోలీసులు , ప్రత్యక్ష సాక్షి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ఎల్బీనగర్ లోని ఆర్టీసీ కాలనీ సిరి నగర్ కాలనీకి చెందిన వీరంతా స్నేహితులు కావడంతో గురువారం రాత్రి అంతా ఒక దగ్గర కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరి స్నేహితుడైన బన్నీ కారుని తీగల వంశీ ఇంటి దగ్గర ఉంచి వెళ్లడంతోవంశీ తన స్నేహితులందరితో కలిసి తన దగ్గర కారు ఉంది సరదాగా ఈత కళ్ళకు వెళ్లి వద్దామని అడగడంతో వారంతా సరేనని తెలపడంతో. గురువారం అర్ధరాత్రి 12 గంటలకు ఎల్బీనగర్ నుండి బయలుదేరారు.ఈ నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో అక్కడ ఒక యాక్సిడెంట్ జరగదు వీరంతా కారు దిగి అక్కడే ఉండి సుమారు తిరిగి మరల మూడు గంటల సమయంలో పోచంపల్లి బయలుదేరి వచ్చారు.కాగా గ్రామంలోకి నాలుగు గంటలు చేరుకోగా సమీపంలోని రఘుపతి టీ కొట్టు వద్ద టీ తాగి ఇక్కడ టిఫిన్ దొరుకుతుందా అని వారిని అడిగారు కాగా ఈ సమయంలో ఎక్కడ దొరకదని వారు చెప్పటంలో తిరిగి కొత్తగూడెంలో టిఫిన్ ఉంటుందని తెలుసుకొని అక్కడికి వెళ్లి నాలుగున్నర గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా వంశీ కారు నడుపుతుండగా మణికంఠ డ్రైవర్ లెఫ్ట్ సీట్లో కూర్చొని ఉన్నాడు. తిరుగు వస్తున్న క్రమంలో జలాల్పురం సమీపంలోకి రాగానే ఒక్కసారిగా మూలమలుపు వద్ద కారు అదుపు తప్పడంతో సడన్ గా హ్యాండ్ బ్రేక్ వంశీ వేయడంతో ఒక్కసారిగా కారు ఎగిరి రెండు పల్టీలు కొట్టి కారు చెరువులోకి దూసుకెళ్లింది. మృత్యుంజయుడు మణికంఠ ఈ నేపథ్యంలో కారు ఒక్కసారిగా చెరువులోకి దూసుకెల్లడంతో కారులోని యువకులు ఒక్కసారి ఆహాకారాలు చేయసాగారు డ్రైవర్ ఎడమవైపు ఉన్న మణికంఠ కారు లోకి నీరు ప్రవేశిస్తుందని తెలుసుకొని అద్దాలను పలగొట్ట సాగాడు కానీ చేతులకు తీవ్ర గాయాలు కాగా అక్కడ పక్కకి ఉన్న సీట్ బటన్ నొక్కడంతో వెంటనే డోర్ తెరుచుకోగా నీటిలో నుండి బయటపడ్డాడు కానీ మిగతా యువకులకు ఈతరావకపోవడంతో నీటిలోనే మునిగి పోయారు. ఈ నేపథ్యంలో ఒడ్డు పైకి చేరుకున్న మణికంఠ సహాయం కోసం ఎదురుచూడ సాగాడు.తెల్లవారుజామున కావడం ఎవరు రాకపోవడంతో కొంత సమయం ఎదురు చూసిన తర్వాత సిటీకి పాలు తీసుకెళ్తామని పాల వ్యాపారని ఆపడంతో విషయం తెలుసుకున్న వ్యాపారి వెంటనే పోలీసులకు, గ్రామస్తులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే క్రేన్ ను తెప్పించి కారును చెరువు నుండి తీయసాగారు.అప్పటికే యువకులంతా నీరు మింగి మృతి చెంది ఉన్నారు.వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించి ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసుకున్నారు.ఈ నేపథ్యంలో సంఘటన స్థలాన్ని ఎసిపి చౌటుప్పల్ మధుసూదన్ రెడ్డి ,సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు చేరుకున్నారు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు.సంఘటనతో దిగ్భ్రాంతికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు.యువకులంతా 25 లోపు వారే కారు ప్రమాదంలో మృతి చెందిన యువకులంతా 25 సంవత్సరాలలోపు వారు రావడంతో వీరంతా ఒక కాలనీకి చెందిన స్నేహితులు. వివిధ ప్రైవేట్ జాబులు చేస్తూ తమ కుటుంబానికి ఆసరాగానీల స్థానం అనుకున్న నేపథ్యంలో ఒక్కసారి జరిగిన ఘటనతో కుటుంబ సభ్యులంతా దిగ్భ్రాంతి చెంది ఉన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులను పూర్తిచేస్తాం

**నార్కట్‌పల్లి, -నవభూమి:** ఐదేళ్ల కాలంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వచ్చే మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తిచేసి గ్రావిటీ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 7న మండలంలోని బీ.వెల్లెంలలో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. తొలుత రిజర్వాయర్‌ను సందర్శించి తర్వాత స్తూపావిష్కరణ జరిగే పైలాన్‌ను సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభమై బీఆర్ఎస్ పాలనలో నిలిచిపోయిన అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామన్నారు. బీ.వెల్లెంల ప్రాజెక్టును కేసీఆర్ రాజకీయ దురుద్దేశంతోనే పూర్తిచేయకుండా నిలిపివేశారని విమర్శించారు. కాంగ్రెసకు ప్రజలు అధికారం ఇవ్వడంతోనే నియంత పాలన అంతమై ప్రజాపాలన మొదలైందన్నారు. బీ.వెల్లెంల ప్రాజెక్టు ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిదేనని అన్నారు. మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, బీ.వెల్లెంల ప్రాజెక్టు కోసం కేసీఆర్ కాళ్లు పట్టుకోవడం మినహా అన్ని రకాలుగా ప్రాధేయపడ్డానన్నారు. ప్రాజెక్టు నా కోసం కాదని, నాకు గ్రామంలో 3 ఎకరాల భూమి మాత్రమే ఉందని, మూసీ మురుగు, ఫ్లోరైడ్ విషపు నీటిని తాగుతున్న జిల్లా ప్రజల కోసమేనని ఆవేదన వ్యక్తం చేస్తు ప్రాజెక్టు పూర్తిచేస్తానని కేసీఆర్ మాట ఇచ్చి మోసం చేశాడన్నారు. ఏది ఏమైనా తమ ప్రభుత్వంలోనే ప్రాజెక్టు ప్రారంభానికి నోచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ప్రాజెక్టు స్వరూపాన్ని, నీటి పంపింగ్ చేసే విధానాన్ని అధికారులు మ్యాప్‌ల ద్వారా వివరించారు.